రాజారావు సీట్లోంచి లేస్తూ ఎదురు సెక్షన్ కేసి చూశాడు. ప్రవీణ సీరియస్‌గా పనిచేసుకుంటోంది.

లిఫ్‌స్టిక్ అద్దిన పెదవులు దూరానికికూడా ఎర్రగా కనిపిస్తూ ఊరిస్తున్నాయి. ఆపిల్ పండులా వున్న శరీరం, పిటపిటలాడుతున్న

వాళ్ళకి దొరకేవాళ్ళు తనకెందుకు దొరకడంలేదు.

ప్రతీ వెధవ ఎవత్తో ఒకత్తెని పట్టి జల్సా చేస్తుంటే తనేం పాపం చేశాడని పెళ్ళాం ఒకత్తేతోనే సరిపెట్టుకోవాలి. ఇవే అతన్ని నిరంతరం వేధించే సమస్యలు.

టీ తాగుతుంటే పరంధామ్ కనబడ్డాడు.

"గురూ. ప్రవీణ ఏంటీ రోజు రోజుకీ మేకప్ పెంచేస్తోంది. చేరినప్పుడు అప్పలమ్మలా వుండేది. నాలుగుజీతం డబ్బులు చేతబడగానే మాంచి చీరెలు, లంగాలూ, బాడీలు కొన్నట్లుంది. దీని అమ్మ... ఇవాళ స్లీవ్ లెస్ బ్లవుజ్ వేసుకొచ్చింది చూశావా" అన్నాడు.

# రంభే నా పెళ్ళాం!

—మునిపల్లె లక్ష్మీరమణ కుమారి

యవ్వనం రాజారావుకి పిచ్చెక్కించింది.

రాజారావుకి నలభై ఏళ్ళు. ఈ మధ్య అతనిని లేనిపోని ఆలోచనలు పట్టుకొని పీడిస్తున్నాయి. పెళ్ళాని చూస్తే రోత పుడుతోంది. ఆమెతో అంతా రొటీన్‌గా గడిచిపోతున్నట్లుంది. విసుగుపుడ్తుంది సెక్సంటే.

అట్లాకాకుండా తనకు ఎర్రెక్కించి చిర్రెక్కించి కైపెక్కించి ఉయ్యాలలూపే వయ్యారికోసం అతని వళ్ళు ఆతృత పడుతోంది.

ఎన్నాళ్ళని ఆ పాచి మొహం దానితోటే సరిపెట్టుకోవాలి. తను ఎందరి గురించో ఎన్ని రకాలో విన్నాడు.

"సుబ్బారావుకి సుందరికీ సంబంధం ఉందిట"

"మీనాక్షీ, వెంకయ్య పట్టపగలే పట్టుబడ్డారుట"

"పాపారావు పురంధశ్వేరీ ఈ మధ్య బొంబాయికి పోయి మజా చేసి వచ్చారుట"

ఇట్లాంటి వార్తలు మొదట్లో ఖుషీగా విన్నా రాను రానూ పట్టరానంత డిప్రెషన్ వస్తోంది.

వాళ్ళందరికీ ఉన్నదీ, తనకు లేనిదీ ఏమిటి?

●●●

"ఆహాహా" అంటూ పిట్టబోధ వంట పట్టిన వాడులా రాజారావు తన్మయత్వంతో విని తల ఊపాడు. అక్కడ్నుంచి ఆ ప్రయత్నంమీదే ఉన్నాడు. ఒకళ్ళకి ఇద్దర్ని సలహా అడిగాడు.

●●●

రాజారావు తల ఊపాడు.

"అవునూ. అదిట్లా చంకలూ, బొడ్డూ చూపించుకుంటూ తిరిగితే దాని మొగుడేం అనడా'' అన్నాడు పరంధామ్.

"వాడు నీకు తెల్సుగా. అడిగి చూడాల్సింది అంటాడో లేదో" ఇకిలించాడు రాజారావు.

"వాడో చవట. కాకపోతే పెళ్ళాం ఇట్లా విరగబడిపోతుంటే చూస్తూ ఊరుకుంటాడా" అన్నాడు పరంధామ్.

ఇద్దరూ ఆఫీసులో ఉన్న ఇతర స్త్రీల గురించి, ఇంటి దగ్గర ఇరుగు పొరుగు అమ్మాయిల గురించి తమ కొలీగ్స్ భార్యల గురించి విస్తృతంగా చర్చించారు. అక్రమ సంబంధాల గురించి ఉపన్యాసం దంచారు.

"ఏమన్నా అనవయ్యా. ఆడవాళ్ళలో ఇదివరకటి మోరల్స్ లేవు. శుభ్రంగా చెడిపోతున్నారు" అన్నాడు పరంధామ్.

"నీవు వీలుచూసుకుని ఓ పిట్టనుపట్టకపోయావా"

"ఏం పడతాం. మన్ని చూసి ఏ పిట్ట వాల్తుంది" నిరాశగా అన్నాడు పరంధామ్.

"వలవేసి చూడు" నవ్వాడు రాజారావు.

"నాకేం లాభం లేదుగానీ, నువ్వే ప్రయత్నించు హీరోలా వుంటావు" ప్రోత్సహించాడు పరంధామ్.

రాజారావు ఒళ్ళు పులకరించింది.



అవును. ఊరికే కలలు కనే బదులు కృషిచేసి కలలు నిజం చేసుకొమ్మన్నారు పెద్దలు'' నవ్వేశాడు తనూ.

''ఇహనేం ట్రై చేయి. బెస్టాఫ్ లక్. ఇంకో విషయం నాకు ఇప్పుడే తెల్సింది. మీ చివరింట్లో వున్న తన్మయి అనే ఆవిడ కారెక్టర్ మంచిది కాదుట. అటు ట్రై చెయ్యరాదూ'' అన్నాడు పరంధావ్ు.

''బాబోయ్. మరీ ముదురు సరుకులువద్దు. వాళ్ళకేమన్నా రోగాలుంటే నాకు అంటుకోవాలనా. ఎవరన్నా ఫామిలీ లేడీస్ అయితే బాగుంటుంది''

''అల్లా పొరపాటునకూడా అనుకోకు. నేనూ ఇలాగే అనుకుని ఒకసారి ఒక ఫామిలీ లేడీతో వ్యవహారం నడిపాను. డాక్టరు ఖర్చు, మందులూ కలిపి రెండువేలపైన అయింది. ఆవిడ ఫామిలీ లేడీ అంటీ నాకీ రోగం ఎలా వచ్చింది అని మా డాక్టర్నడిగా. ఆవిడ ఫామిలీ టైపే అయినా ఆవిడ మొగుడు నీలాంటివాడే అయుండవచ్చుగా అంటూ నవ్వాడు...'' ఫెళ్ళున నవ్వుతూ చెప్పాడు పరంధావ్ు.

''అయితే మరి... మనకి గారంటీ సరుకు ఎలా దొరుకుతారు'' సందేహంగా చూశాడు రాజారావు.

''గారంటీ లేదు దిబ్బా లేదు. లాటరీ వేసినట్లే''

''సరే చూద్దాంలే. అసలు పిట్ట వల్లో పడినప్పటి మాటగా'' నిట్టూర్చి అక్కడినుంచి కదిలాడు రాజారావు.

ఆనాటినుంచీ రాజారావుకి కూర్చున్నా, నిల్చున్నా, అన్నం తింటున్నా ఆఖరికి నిద్రపోతున్నా అదే ధ్యాస. పిట్టను పట్టేదెలా?

ఈ విషయంలో అనుభవజ్ఞుల సలహా తీసుకోవటం మంచిదనిపించి షోకిల్లా రాయుడని పేరుపొందిన రామచంద్ర విజయ్ దగ్గరకి వెళ్ళాడు.

విజయ్ నల్లగా తుమ్మమొద్దులా వుంటాడు. చూడ్డానికో స్ట్రీట్ రౌడీలా వుంటాడు. కానీ అతనికి బోలెడుమంది ఆడవాళ్ళతో సంబంధం వుందని చెప్పుకుంటారు. బహుశా వుండే వుండాలి. చాలా మంది అతని దగ్గరకు వచ్చి కూర్చుని గంటలు గంటలు మాట్లాడుతూ వుంటారు. ఆ వచ్చే ఆడవాళ్ళందరికీ అతనితో సంబంధం వుండి వుంటుందని రాజారావు అభిప్రాయం.

''విజయ్ ఎంతసేపూ స్వలాభమే కాదు. కాస్త పరోపకారం కూడా చేస్తుండాలి. పిట్టల్ని పట్టడం ఎట్లాగో నాక్కూడా నేర్పరాదూ'' అన్నాడు.

విజయ్ ఫెళ్ళున నవ్వాడు. పెద్ద కొమ్మ విరుగుతున్నట్టు... ''దానికేం వినే ఓపిక వుంటే ఎంతైనా చెప్తాను. నువ్వు ముందు పిట్టల్తో మర్యాదగా, మంచిగా మాట్లాడాలి. ఒక యోగిలా పోజు పెట్టాలి. వాళ్ళ యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలి. వాళ్ళ సమస్యలేమన్నా చెప్తే సానుభూతిగా వినాలి. వాళ్ళేమన్నా అడిగితే నీకు వీలైనంత సాయం చెయ్యాలి. ఆ తర్వాత వాళ్ళ అభిరుచికి తగ్గట్లు సెంట్లు, పౌడర్లు ప్రజెంట్ చెయ్యాలి. ఆ తర్వాత మెల్లగా లైన్‌లోకి లాగాలి. తొందరపడ్డావో పిట్ట బెదిరి జారుకుంటుంది. అంతేకాదు. కాస్త మెతకరకం అయితేనే మంచిది. లేకుంటే మనల్ని

శు(భంగా వాడుకుని వాళ్ళ పనులు చేయించుకొని తీరా సమయం వచ్చే సరికి అబ్బెబ్బె నేనలాంటిదాన్ని కానండీ అని (పతి(వతల్లా పోజుపెట్టి జారుకుంటారు. లేకుంటే అరిచి గొడవచేస్తారు. ఏదైనా మనకి నష్టమే. కాబట్టి జా(గత్తగా సెలెక్ట్ చేసుకోవాలి'' అంటూ బోధించాడు.

''ఆహాహ'' అంటూ పిట్టబోధ వంట పట్టినవాడులా రాజారావు తన్మయత్వంతో విని తల ఊపాడు. అక్కడ్నుంచి ఆ (పయత్నంమీదే ఉన్నాడు. ఒకళ్ళకి ఇద్దర్ని సలహా అడిగితే మంచిదని పక్క సెక్షన్‌లో పనిచేస్తున్న సుబ్బ గవరయ్య దగ్గరికి కూడావెళ్ళి సలహా చెప్పమని అడిగాడు.

సుబ్బ గవరయ్యకి షేర్ల బిజినెస్ కూడా వుంది. ఈ షేర్లు కొని ఆ షేర్లు అమ్మి, అటుచేసి ఇటుచేసి డబ్బు బాగా సంపాదించాడు. ఆ షేర్ల లావాదేవీలో బోలెడంతమంది ఆడాళ్ళు అతని దగ్గరికి వచ్చి పోతుంటారు. వాళ్ళందరితో గవరయ్య జోవియల్‌గా, విట్టీగా మాట్లాడి నవ్విస్తుంటాడు. పదే పదే అతని దగ్గరికి వచ్చి పోతుండటంతో అతనికీ ఆ వచ్చే ఆడాళ్ళకీ సంబంధం వుందని ఆఫీసంతా గుప్పుమంటుంటుంది. గవరయ్య అవునూ కాదని చెప్పకుడా సస్పెన్స్‌లో పెట్టి అందర్ని పంపుతుంటాడు.

రాజారావు పిట్టల వల ఎలాగో చెప్పమని అడగ్గానే గవరయ్య చిద్విలాసంగా నవ్వాడు. సుబ్బ గవరయ్యకి ఏదన్నా సరే కంపెనీ భాషలో షేర్ల వోకాబ్యులరీ యూజ్ చెయ్యటం అలవాటు.

''మనుషులకీ కంపెనీలకీ తేడా లేదయ్యా. నువ్వు సెలెక్ట్ చేసుకోబోయేముందు ఆ కంపెనీకి (స్ట్రాంగ్ ఫండమెంటల్స్ వున్నాయా లేదా అని చూస్తావు కదా. (స్ట్రాంగ్ ఫండమెంటల్స్ వున్న కంపెనీ అయితే డిమాండ్ ఎక్కువ వుండి అలాట్‌మెంట్ అవకాశం తక్కువ. మార్కెట్లో విపరీతమైన ధర. ఇక్కడ మనుషులకి (స్ట్రాంగ్ ఫండమెంటల్స్ అంటే మంచిభర్త, ఏ (పాబ్లెమ్స్ లేక పోవటం, పెళ్ళికాకపోయినా ఏ దిగులూ లేని బతుకు అయి వుండటం అన్నమాట. వీళ్ళు మనకి పడరు. అదే వీక్ ఫండమెంటల్స్, అంటే పెళ్ళికాక ఏడవటం, అయితే గనుక మొగుడు మంచోడు కాకపోవటం. ఇట్లాంటివి పట్టావనుకో ధడేల్ని పడతారు. పెద్ద ఖర్చుకాదు. వాళ్ళకావల్సిందల్లా గుప్పెడు సానుభూతి, కాస్తంత ఓదార్పు. అవి ఇచ్చి నీ పని నువ్వు చక్కబెట్టుకో'' గవరయ్య ఉపదేశం రాజారావు (శద్ధగా వింటున్నాడు.

ఇంతలో ఒక మనిషి ఆదారాబారాగా సెక్షన్‌లోకి చొరబడ్డాడు.

''ఇక్కడున్నావుటయ్యా గవరయ్యా. నువ్విలాగ కూర్చో. అవతల నీ పెళ్ళాం ఎదురింటి రాంబాబుతో బొంబాయి బస్సెక్కి పారిపోయింది. నీ దుంపతెగ రేపొద్దున లోకానికి మొహం ఎలా చూపిస్తావయ్యా. నువ్వు ఇట్లా ఇష్టంవచ్చినట్లు తిరుగుతుంటే ఆవిడ మా(తం ఎన్నాళ్ళని భరిస్తుంది'' తలవాచేట్లు చివాట్లు పెడ్తున్నాడాయన.

''అంటే... వీక్ ఫండమెంటల్స్ చూసి రాంబాబు, గవరయ్య పెళ్ళాన్ని పట్టేశాడన్నమాట. అయ్యబాబోయ్. నేనూ గవరయ్యలాగే (పవర్తిస్తే నా పెళ్ళాం ఫండమెంటల్స్ కూడా వీక్ అయి ఎవడో నాలాంటివాడే లేపుకుపోతాడు. బాబోయ్. నాకు నా పెళ్ళాం చాలు. ఆవిడే రంభా, ఊర్వశీ అనుకుని సరిపెట్టుకుంటున్నాను'' రాజారావు చెంపలు వేసుకున్నాడు.

*



**వణుకు**

''డాక్టర్‌గారూ! నేను వుంగరాన్ని మింగేశానండీ... మింగేశాను..

''మరి ఆయనెందుకు అలా వణికిపోతున్నారు?''

''ఉంగరం ఆయన్దేనండి మరి.

—పద్మ(శీ (మాణిక్యారం).


